# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 28-09-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

**1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" కార్యక్రమం 126వ సంచిక ఈ ఉదయం 11 గంటలకు ప్రసారం కానుంది.**

**2. రాష్ట్రాన్ని 2027 నాటికి ఉత్తమ పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**

**3. తెలంగాణ టూరిజం కాంక్లేవ్‌లో 30 కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**

**4. ఆంధ్రప్రదేశ్ శాసన సభ, శానన మండలి వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.**

**5. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఈరోజు శ్రీ మహాచండీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు.**

==========================

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 126వ సంచిక ఈ ఉదయం 11 గంటలకు ప్రసారం కానుంది. మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

--------------------------

రాష్ట్రాన్ని 2027 నాటికి ఉత్తమ పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. విజవాయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిన్న నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన టూరిజం పాలసీ కార్యాచరణ మార్గదర్శకాలను విడుదల చేశారు. టూరిజం శాఖ హోం స్టే పోర్టల్ ను ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

వాయిస్.. 30 సెకన్లు

--------------------------

తెలంగాణ టూరిజం కాంక్లేవ్ – 2025లో 30 కొత్త ప్రాజెక్టలు ఏర్పాటుకు ఒప్పందాలు జరిగాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని శిల్పకళా వేదికలో నిన్న నిర్వహించిన టూరిజం కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి పాల్గొని, మాట్లాడుతూ.. కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు వల్ల 15 వేల 279 కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు. అదేవిధంగా 19 వేల 520 మందికి ఉద్యోగవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. “సేవా పర్వ్” పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ‘ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్’ ద్వారా కేంద్రప్రభుత్వం దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని ఎలా బలోపేతం చేసిందో ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ ( 1.11 సెకన్లు )

---------------------------

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంలో పాశుద్ధ్య కార్మికుల సేవలు కీలకమని ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ‘స్వచ్ఛతా హి సేవ’ కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ కిట్లు, యూనిఫామ్ ను ఆయన నిన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

---------------------------

నంద్యాల డైరీ అక్రమాలపై విచారణ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. శాసన సభ ప్రశ్నోత్తరాలలో భాగంగా సభ్యులడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. విచారణ క్రమంగా జరగడం లేదని సభ్యులు పేర్కొంటున్నందున విచారణాధికారులను మార్చి సమగ్ర విచారణ జరిపిస్తామని, అక్రమాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కాగా, ఆంధ్రప్రదేశ్ శాసన సభ, శానన మండలి వర్షాకాల సమావేశాలు నిన్న నిరవధికంగా వాయిదా పడ్డాయి. శాసన సభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సమావేశాలు 8 రోజుల పాటు 45 గంటల 53 నిముషాలు జరిగాయని తెలిపారు.

అంతకు ముందు శాసన మండలి సమావేశాలను చైర్మన్ కొయ్యే మోషేను రాజు నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మండలిలో ఈ సమావేశాల్లో 6 బిల్లులు ఆమోదం పొందినట్లు పేర్కొన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు దేవీ శరన్నవరాత్రులలో భాగంగా 7వ రోజైన ఈ రోజు శ్రీ మహాచండీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇదిలా ఉండగా శ్రీశైలంలో దసరా మహోత్సవాల సందర్భంగా 7వ రోజైన ఈ రోజు అమ్మవారు భక్తులకు కాళరాత్రి అలంకారంలో దర్శనమిస్తున్నారు.

మరోవైపు తెలంగాణలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఈరోజు వెన్నముద్దల బతుకమ్మను నిర్వహించనున్నారు.

---------------------------

వస్తు సేవా పన్ను- జిఎస్టీ సంస్కరణల్లో భాగంగా కొన్ని వస్తువల పన్ను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పల్నాడు జిల్లా చెందిన చిరు వ్యాపారి వి.రాజు ఆకాశవాణితో మాట్లాడుతూ..

..వాయిస్.. 25 సెకన్లు

---------------------------

పిల్లలు, గర్భిణీలు, బాలింతలలో పౌష్టికాహార లోపాన్ని నివారించడం కోసం కేంద్ర ప్రభుత్వం పోషణ్ అభియాన్ పథకాన్ని అమలు చేస్తుందని ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా ఉయ్యూరు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి కనకదుర్గ తెలిపారు. ఉయ్యూరులో నిన్న ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంపూర్ణ పోషకాహారాన్ని అందింస్తున్నామని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందించడంతోపాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

---------------------------

ఆసియా కప్ సిరీస్‌లో భాగంగా టైటిల్ కోసం భారత్, పాకిస్థాన్ జట్లు ఈ రోజు తలపడనున్నాయి. దుబాయ్‌లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. ఈ సిరీస్ లో భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటికే రెండు సార్లు తలపడగా, రెండు మ్యాచ్‌లలోనూ భారత్ జట్టు విజయం సాధించింది. భారత కాలమానం ప్రకారం ఈ రోజు రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

---------------------------

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద తీరం దాటిందని, ఇది పశ్చిమ దిశగా కదులుతూ ఈరోజు బలహీనపడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవరణ శాఖ అధికారి ఎమ్. వెంక్రటావు తెలియజేస్తూ,

..వాయిస్.. 13 సెకన్లు

మరోవైపు తెలంగాణలో రానున్న రెండురోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

=====================